# విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన.

## జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లో హెల్త్ క్యాంప్.

## డాక్టర్ జ్యోతి.



ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిధి. చలికాలంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో విద్యార్థినిలు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండవ వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి విద్యార్థినిలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని అయినపెల్లి గ్రామంలోని జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ లోని విద్యార్థినిలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సలహా సూచన మేరకు హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు వైద్య అధికారిని తెలుపుతూ. జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్లోని విద్యార్థినిలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని మాట్లాడుతూ చలికాలంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని జలుబు, దగ్గు, ఫ్లూ, స్కిన్ కేర్ పట్ల జాగ్రత్తగా ఉండాలని చేతులు కాళ్లు పొడిబారకుండా కొబ్బరి నూనె కానీ మాయిశ్చరైజేషన్ క్రీమ్స్ గాని వాడాలని వెచ్చని దుస్తులు ధరించాలని, తడి దుస్తులు ధరించడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుందని తెలుపుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రక్తహీనత ఉన్నవారికితగు సూచన సలహాలు అలాగే ప్రతి రోజువేడివేడి ఆహారంను తినుబండారాలను తీసుకోవాలని విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సివల్ రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎం జ్యోతి, హెల్త్ అసిస్టెంట్గొడిశాల భాస్కర్, స్కూల్ హెల్త్ సూపర్వైజర్ శిరీష, విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గందమళ్ళ రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలి

## : సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు.

యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 20 వుదయం ప్రతినిధి : గంధ మల్ల రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కౌన్సిల్ సమావేశం జంగ ఆంజయ్య ఆధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅదితిగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు హాజరై మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో సాగు తాగునీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నారు కానీ అవి ప్రకటనలకే పరిమితమైనాయన్నారు. బునాదిగాని కాలువకు నిధులు మంజూరు చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటన చేసింది కానీ పనులు ప్రారంభించడంలో వెనుకంజలో ఉన్నారని మూసి ప్రక్షాళన విషయంలో కేంద్రం రాష్ట్రం నిధులు సరిపడా తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని నాలుగు సంవత్సరాల సమయం లో మూసి కాలువ ప్రక్షాళన




సాధ్యం కాదని యుద్ధ ప్రాతిపదికన పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆర్భాటాలు తగ్గించి పనులు తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఆలేరు నియోజకవర్గం లోని గల గందమల్ల రిజర్వాయర్ చాలా ప్రాముఖ్యత గల ప్రాజెక్టు అని రిజర్వాయర్ త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం చెరువులు నింపే కార్యక్రమం మంచిదే కానీ శాశ్వత పరిష్కారం కాదని, వెంటనే జిల్లాలోని సాగు తాగునీరు కొరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు . జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లూరి రాజయ్య మాట్లాడుతూ మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించడానికి గ్రామ శాఖలు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బండి జంగమ్మ ,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రాజపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం, ఒగ్గు కరుణాకర్ రచ్చ నర్సింలు, ఎండి దస్తగిరి ,గంధ మల్ల రాజయ్య ,ముక్క శ్రీశైలం, మాచర్ల నరసయ్య ,రవి ,దయ్యాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి శ్రద్ధాంజలి.

## బిజెపి నియోజకవర్గ అభ్యర్థి పుల్లారావు.



ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిధి. మండల కేంద్రానికి చెందిన కొట్టే వెంకటరత్నం తల్లి కొట్టే యాదమ్మ( 75) అనారోగ్యంతో మృతి చందగా మృతదేహాన్ని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు (ప్రతాప్) సందర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల సీనియర్ నాయకులు తౌటు రమేష్, భూక్య లకుపతి, కొరటాల శ్రీనివాస్, సామ మల్లారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ప్రీ-హాస్పిటల్ సెటప్ లో ఎమర్జెన్సీ స్ట్రోక్ కేర్ బలోపేతం

## భారతదేశంలో ప్రీ-హాస్పిటల్ సెటప్ లో ఎమర్జెన్సీ స్ట్రోక్ కేర్ బలోపేతం

హైదరాబాద్, నవంబర్: బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ ఇండియా తన ఏంజెల్స్ ఇనిషియేటివ్ ద్వారా రెడ్. హెల్త్ తో అవగాహన ఒప్పందం పై సంతకం చేసి భాగస్వామ్యం కుదుర్చుకుంది, అదే ఎమర్జెన్సీ కేర్ నిపుణులు, తద్వారా భారతదేశంలో ఎమర్జెన్సీ ప్రీ-హాస్పిటల్ స్ట్రోక్ కేర్ సేవలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ సహకారం అత్యవసర ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి సకాలంలో, ప్రాణాలను రక్షించే వైద్య చికిత్సలకు మద్దతు ఇవ్వడానికి ఈ భాగస్వామ్య ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవానికి పురస్కరించుకొని ఒప్పందంపై సంతకాలు జరిగాయి, భారతదేశంలో ప్రస్తుతం స్ట్రోక్ కేసులు పెరుగుతూ వస్తున్నాయి, డేటా ప్రకారం, స్ట్రోక్ ఇప్పుడు మరణానికి నాల్గవ స్థానం . వైకల్యం లో ఐదవ స్థానంలో ఉన్నది. దాని ప్రాబల్యం ఉన్నప్పటికీ, చాలా మంది రోగులు క్లిష్టమైన "గోల్డెన్ పీరియడ్" తర్వాత ఆసుపత్రికి చేరుకుంటున్నారు, ఈ కట్నం చేత సమర్ధవంతమైన చికిత్స పొందే అవకాశాలు తగ్గిపోతున్నాయి. లక్షణాలు కనిపించిన 4.5 గంటల్లోపే రోగికి చికిత్స అందించడం చాలా ముఖ్యం. వేగంగా ప్రతిస్పందించడం, సమగ్ర శిక్షణ, ప్రీ-




హాస్పిటల్ సదుపాయం అధునాతన వైద్య ప్రోటోకాల్స్ పాటించి అంతరాయం లేకుండా లక్ష్యంపై దృష్టి పెట్టడం ద్వారా ఈ భాగస్వామ్యం తోడ్పడుతుందని అని రెడ్. హెల్త్ ఫౌండర్, సీఈఓ ప్రభ్ దీప్ సింగ్ అన్నారు. "ఆర్గనైజ్డ్ గా ఉండి, సకాలంలో చికిత్స అందేలా చేస్తే స్ట్రోక్ ఫలితాలను మార్చగలమని మేము నమ్ముతున్నాము. రెడ్. హెల్త్ అంబులెన్స్ సర్వీసెస్ తో సహకారం అత్యవసర స్ట్రోక్ సంరక్షణను బలోపేతం చేసి ప్రతి రోగికి వేగంగా, అధిక-నాణ్యత గల సహాయం అందేలా చేస్తాము. మేము కలిసి, రోగులను గుండెకు సంబంధించి మంచి ఆరోగ్య సంరక్షణ అందించి భారతదేశం అంతటా కుటుంబాలలో ఆశను పెంచే ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్మిస్తున్నాము." బోహ్రింగర్ ఇంగెల్ హీమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గగన్ దీప్ సింగ్ బేడీ చెప్పారు. రెడ్. హెల్త్ ఫౌండర్, సీఈఓ ప్రభ్ దీప్ సింగ్ మాట్లాడుతూ., "స్ట్రోక్ భారతదేశం అంతటా ఏటా 1.9 మిలియన్లకు పైగా ప్రజలకు సహాయ పడనుంది. ప్రాణాలను కాపాడటానికి ఫలితాలను మెరుగుపరచడానికి సకాలంలో చికిత్స అందించడం చాలా ముఖ్యం అని తాము విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు .

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ కు ఘనస్వాగతం



జనగాం నవంబర్ 20 (వుదయంప్రతినిధి ) : కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నల్ల అండాలమ్మ శ్రీరాములు ప్రమాణ స్వీకారం మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగార ప్రీతమ్ కు , టీపీసీసీ సభ్యుడు దబ్బెట రమేశ్ లకు ఆలేరులో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు స్వాగతం పలికారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ముందుగా జనగామలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి దేవరుప్పుల మీదుగా కొడకండ్లకు చేరుకొని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ 30వ డివిజన్ కార్పొరేటర్ బొట్ల శ్రీను, గొర్రె మహేందర్, హనుమకొండ జిల్లా ల ఉపాధ్యక్షుడు నందిపాక భాస్కర్, కందికట్ల రాజయ్య, ఎర్ర రాంచందర్, సోమారపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండ పేట దేవాలయం టెండర్లు



ఊర్కొండ ,నవంబర్20(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండం ఉరుకొండ పేట గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం టెండర్లు 28/11/2024 గురువారం నాడు వేసినట్లు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలో ఉరుకొండ పేట దేవాలయం యొక్క సంవత్సరపు టెండర్లు దేవాదాయ శాఖ మహబూబ్నగర్ కార్యాలయంలో జరగవలసిన టెండర్లు ప్రక్రియ రద్దుచేసి ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లోనే స్థానికంగా టెండర్లను నిర్వహించబడుతుందని ఈవో సత్య చంద్ర రెడ్డి తెలిపారు . గురువారం నాడు 28/11/3024 నాడు నిర్వహించబడుతుంది. ఆసక్తిగల వారు వేలంపాటకు ముందు మధ్యాహ్నం 12 గంటల లోపు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా మీడియా ద్వారా తెలియజేశారు ఆలయ ఈవో తెలిపారు.

# పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ షాపింగ్‌కు ప్రాధాన్యత

- 48 శాతం ప్రజలు ఈ-కామర్స్ వైపు మొగ్గు
- 80 శాతం క్రెడిట్ కార్డ్ ఆఫర్లతో ప్రయోజనం
- పైసాబజార్ నిర్వహించిన సర్వేలో వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 18, 2024: పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ షాపింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఇటీవల నిర్వహించిన పైసాబజార్ సర్వేలో వెల్లడైంది. పండుగ షాపింగ్ కోసం క్రెడిట్ కార్డులు ఉపయోగించే వారిలో 48 శాతం మంది ఈకామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను ఎంచుకున్నారు. మరో 45 శాతం మంది ఫిజికల్ స్టోర్‌లలోనూ ఆన్‌లైన్‌లోనూ షాపింగ్ చేశారు. అయితే, ఏడు శాతం మంది మాత్రమే నేరుగా షాపింగ్‌కి మొగ్గు చూపారు. ఈ ట్రెండ్‌కు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు తమ పండుగ సీజన్ అమ్మకాల సమయంలో అందించే ఆకర్షణీయమైన ఆఫర్లు వల్లేనని చెప్పవచ్చు. క్రెడిట్ కార్డ్ ఆధారిత ఆఫర్లు, ఇతర డిస్కౌంట్స్ కోసం ఈ-కామర్స్ చుట్టూ తమ పండుగ షాపింగ్‌ను ప్లాన్ చేసుకున్నట్లు సుమారు 85 శాతం వినియోగదారులు చెప్పారు. 80 శాతం మంది ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో తమ క్రెడిట్ కార్డ్‌పై తగ్గింపులు, ఆఫర్లతో ప్రయోజనం పొందారని సర్వే తెలిపింది. కేవలం 11 శాతం మంది ఫిజికల్ స్టోర్‌లలో తమ కార్డ్‌లపై ఆఫర్‌ల ప్రయోజనాన్ని పొందారు. ఈ పండుగ సీజన్‌లో తమ క్రెడిట్ కార్డ్‌లపై పెద్ద ఆఫర్లు ఏవీ కనిపించలేదని కేవలం 9 శాతం మంది మాత్రమే చెప్పారు. ఈ సందర్భంగా పైసాబజార్ క్రెడిట్ కార్డ్స్ హెడ్ రోహిత్ చిబ్బర్ మాట్లాడుతూ ఈ పండుగ సీజన్‌లో ఆన్‌లైన్ షాపింగ్ వైపు వినియోగదారుల ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. క్యాష్‌బ్యాక్, నో-కాస్ట్ ఈఎంఐ పట్ల ఆసక్తి చూపిస్తున్నారన్నారు. డిజిటల్ లావాదేవీలు వినియోగదారుల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసిన క్రెడిట్ కార్డ్ వినియోగదారులు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తదితర ప్లాట్‌ఫారమ్‌లలో అత్యధిక పొదుపు చేసినట్లు వెల్లడించారన్నారు. వీరిలో ముగ్గురిలో ఇద్దరు తమ వద్ద క్రెడిట్ కార్డులు ఉన్నాయని చెప్పారన్నారు. ఆన్‌లైన్ కొనుగోళ్లకు నో-కాస్ట్ ఈఎంఐ ఎంపిక కూడా శక్తివంతంగా నిలిచిందన్నారు. 68 శాతం క్రెడిట్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ సౌకర్యాలను ఎంచుకున్నారని తెలిపారు. 57 శాతం మంది ప్రత్యేకంగా నో-కాస్ట్ ఈఎంఐని ఎంచుకున్నారన్నారు. 75 శాతం మంది తాము ప్రధానంగా స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌ల వంటి గాడ్జెట్‌ల కోసం ఖర్చు చేసినట్లు తెలిపారన్నారు.

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డే వంటి ప్రధాన ఈవెంట్‌ల సమయంలో ఈ వస్తువులపై గణనీయమైన తగ్గింపులు కలవన్నారు. ఈ సర్వే కోసం.. సుమారు 700 క్రెడిట్ కార్డు వినియోగదారులను సర్వే చేశామన్నారు. అందులో 45 శాతం మంది టైర్ 1 మెట్రో నగరాలకు చెందిన వారున్నారు. 68 శాతం మంది ఉద్యోగులు, 76 శాతం మంది 35 ఏళ్ల లోపు వయస్సు గల వారు ఉన్నారన్నారు.

# బేగంపేట చెరువులోనికి నీళ్లు మళ్లింపు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 20 వుదయం ప్రతినిధి : గోదావరి జలాల కాల్వల నుండి బుధవారం రాజపేట మండలం గండి చెరువులోకి నీటిని మళ్ళించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితోనే ఇబ్రహీంపురం వద్ద కాల్వ నుండి బేగంపేట చెరువులోనికి నీళ్లు వస్తున్నాయని ఈ సందర్భంగా రైతులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాసుల భాను భైరపాండురంగం, సీనియర్ నాయకులు పెంట గోపాల్, కిరణ్, పులి సత్తయ్య, రైతులు నీల రమేష్, గుర్రం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప అక్షింతలతో చిన్నారిని ఆశీర్వదించిన ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్.



ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిధి. మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన బెల్లీ యాకస్వామిరమ దంపతుల కుమార్తె వస్త్ర అలంకరణకు ఉమ్మడి జిల్లా ఓడిసిఎమ్ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, వేములపల్లి ప్రకాష్ రావు హాజరై చిన్నారి ఐశ్వర్యపై నిండు మనసుతో పుష్పాక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సొసైటీ డైరెక్టర్ మేకల కుమారస్వామి, నాయకులు ఎస్కే మౌలానా, కత్తుల వెంకటేశ్వర్ రావు, గండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడి అరెస్టు

జనగామ, నవంబర్ 20(ఎ.ఎం.ఎస్): జనగామ జిల్లా కేంద్రంలోని ఏబివి ప్రభుత్వ డిగ్రీ కలశాలలో జూనియర్ అసిస్టెంట్ పై దాడి చేసి చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నిందితుడిని బుధవారం పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టి అతని వద్ద నుండి 77 వేల విలువల 10 తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మహబూబాబాద్ జిల్లా బక్కరుప్పుల గ్రామానికి చెందిన కేలోత్ సాయి కృష్ణగా ఏసిపి పార్థసారథి వెల్లడించారు.

# గ్రీన్ వుడ్ స్కూల్లో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 20(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ హైస్కూల్లో బుధవారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాలలోని నర్సరీ, ఎల్ కేజీ, యూ కేజీ, తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్ డే పురస్కరించుకొని వివిధ రకాల పండ్ల ఆకారమైన కాగితపు దుస్తులను ధరించి, ఆరోగ్యకరమైన ఆహారం యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని ప్రైమరీ విభాగంలోని విద్యార్థిని విద్యార్థులకు ఫ్రూట్స్ పై అవగాహన కలిగే విధంగా విద్యార్థులకు పండ్లు ధరించి సృజనాత్మక ప్రదర్శనల ద్వారా విద్యార్థులు జ్ఞానాన్ని పొందే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు పిల్లలు పండ్ల ప్రయోజనాలు మరియు ఉపయోగాలపై అవగాహన పాటలు, పద్యాలు మరియు ప్రసంగాల మిక్స్ ద్వారా ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు పిల్లల్లో చక్కటి ఎదుగుదలకు కోసం ప్రతిరోజు పౌష్టికాహారమైన ఆకుకూరలు, కోడిగుడ్లు, ఆయా సీజన్లలో దొరికే పండ్లను తినాలని విద్యార్థులకు సూచించడం జరిగిందని అన్నారు బాల్యంలోనే పిల్లలకు తమ పాఠశాలలో అన్ని అంశాలపై అవగాహన కలిగే విధంగా బాల్య విద్యకు వినూత్న విధానాలను ప్రదర్శిస్తు నేర్పించడం జరుగుతుందని అన్నారు దానిలో భాగంగానే ఫ్రూట్స్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ టిఫిన్ బాక్స్ లలో పండ్లను తీసుకొచ్చారని అన్నారు, ఈ కార్యక్రమంలో హెచ్ఎం చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయురాలు సుష్మ, హీరా, తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రవీణ్ నాయక్.



బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 20. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గంధంపల్లి కి చెందిన ముత్తంచెట్టి స్వరూప కు 21,000 సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సీఎం రేవంత్ రెడ్డి చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చు చేసిన పేద వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బోడ సాయిక్రిష్ణ,చల్ల సురేష్,గట్టు శ్రీను,ధార రఘుపతి,యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాల అమలులో మ్యానీఫెస్టో కమిటి చైర్మన్ విఫలం

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 20(వుదయం ప్రతినిధి) సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులవి 420మాటలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాల్లో బాగంగా పలిమెల మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ఇంటింటికి తిరిగి సంతకాలు పెట్టి మరీ ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ఆగం చేశారని ఆయన అన్నారు. వంద రోజులు పూర్తియిపోయి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలో ఒక్క మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ఆయనప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటి అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే వాళ్లను దగా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే పథకాల అమలులో విఫలం అయ్యారని, ఆనాడు కేవలం అధికారం, పదవుల కోసమే చూశారే తప్ప పేద ప్రజల సంక్షేమంపై ఆలోచన చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అబద్దాలు అని, గృహజ్యోతి పేరు మీద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని చెప్పి ప్రజలను మోసం చేశారు అని, మళ్లీ బిల్లు లు వస్తున్నాయని, కరెంటు సక్రమంగా ఉండడం లేదని ప్రజలు చెప్తున్నారని అన్నారు, సన్నరకం ధాన్యంకు బోనస్ అంటూ రైతును మభ్యపెడుతున్నారని, ఇప్పటి వరకు రైతురుణమాఫీ వంద శాతం చేయలేదన్నారు. తెలంగాణాలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామంటూ మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని, ఇక్కడి తరహాలోనే మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలను మర్చి విజయోత్సవాలు జరుపుకోవాలని చూస్తున్నారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, శ్రీపతి బాపు,జక్కు రాకేష్, జనగాం సమ్మయ్య, జవాజి తిరుపతి, ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, కేదారి గీతా బాయ్, తోపాటు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలపై సమరం

**: సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్**

**– మెదక్ జిల్లా పోలీస్ ఎస్పీ ఆధ్వర్యంలో ఊరూర ప్రచారం – జిల్లాలో 74 కార్యక్రమాలు పూర్తి చేశారు...**





మెదక్, ( 2024 నవంబర్ 20 వుదయం ప్రతినిధి : ప్రజలు మూఢనమ్మకాలను పెట్టుబడిగా మంత్ర తంత్రాలు గుప్తనిధులంటూ నమ్మించి నట్టేట ముంచే మంత్రగాల నుంచి ప్రజలను కాపాడేందుకు మెదక్ జిల్లా పోలీసులు విస్తృత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మెదక్ జిల్లా పరిధిలో రోజురోజుకు పెరిగిపోతున్న అసాంఘిక దురాచారాల పట్ల చైతన్యత వచ్చేందుకు సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ వారితో మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి బాణామతి చేతబడి మంత్రాలపై ప్రదర్శనలు ఇప్పిస్తున్నారు. శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇప్పటికీ గ్రామాల్లో మంత్రాలు చేతబడి బాణామతి క్షుద్ర పూజలు దయ్యాల భూతాల పేరుతో అమాయక ప్రజలని మోసం చేయడం దురదృష్టకరమని. ఓవైపు విద్యార్థుల్లో మరోవైపు ప్రజల్లో రోజురోజుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

– మూఢనమ్మక సంఘటనలు

– రామాయంపేట మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలో చేతబడి చేస్తుందని అనుమానంతో వృద్ధురాలిపై పెట్రోల్ పోసి కాల్చి చంపేసిన సంఘటన ఉమ్మడి జిల్లాలో సంచలనం సృష్టించింది.

– తూప్రాన్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో చేతబడి చేస్తున్నారని నెపంతో ముగ్గురిపై దాడి చేశారు.

– గతంలో అల్లాదుర్గ మండల కేంద్రంలో మంత్రాలు బాణామతి చేస్తున్నారని నెపంతో కరెంట్ స్తంభానికి కట్టేసి దాడి చేశారు.

– మెదక్ రూరల్ పరిధిలోని పాతూరులో మంత్రాలు చేస్తున్నారు చేతబడి చేస్తున్నారని భయాందోళన ప్రజలు ఉన్నారు.

– గత కొన్ని సంవత్సరాలుగా మెదక్ జిల్లా పరిధిలో 46 గ్రామాల్లో మంత్రాలు, చేతబడి, బాణామతి క్షుద్ర పూజల పేరుతో దాడులు హత్యలు జరిగాయి.

– మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు

ఇలాంటి మూఢనమ్మకాలు బలంగా ఉన్న గ్రామాల్లో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ వారు ప్రదర్శనలు ఇస్తున్నారు ఇప్పటికే రామాయంపేట మండలంలోని కాట్రియాల, ప్రగతి ధర్మారం, ఝాన్సీ లింగాపూర్, లక్ష్మీపూర్, టేక్మాల్ మండల్ లోని గొల్లగూడెం, హవేలీఘన్పూర్ మండలంలోని హౌరంగాబాద్, వెల్దుర్తి లోని జలాల్పూర్ తండా, నార్సింగ్ లోని పెద్ద తండా, కౌడిపల్లి లో మహమ్మద్ నగర్, అల్లాదుర్గాలోని గుడి పెద్దాపూర్, తూప్రాన్ లోని కిష్టాపూర్, నిజాంపేటలోని చెలిమెడ, కుల్చారం కన్నెపల్లి, అల్లాదుర్గ ముప్పారం పూర్తికాగా జిల్లాలోని 27 గ్రామాల్లో రోజుకో గ్రామంలో ఇంద్రజాల ప్రదర్శనలు చూపించనున్నారు.

– మూఢనమ్మకాలు ప్రజలు విశ్వసించకూడదు

గ్రామాల్లో పట్టణంలో ఉన్న ప్రజలు చేతబడి, మంత్రాలు, బాణామతి, క్షుద్ర పూజలు మహిమలు మూఢనమ్మకాలను విశ్వసించకూడదని జిల్లాలోని 46 గ్రామాల్లో మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శన ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని. ప్రజలు సద్వినియోగం చేసుకొని మూఢనమ్మకాలు వీడాలి

– ప్రదర్శనలు మార్పులు తెస్తాయి : మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

కిష్టాపూర్ లో పచ్చి వేపాకులపై నీళ్లతో మంటలు లేపగా, ఇనుప సువ్వను నాలుకకు గుచ్చుకోని చూయిస్తే ప్రజలంతా ఆశ్చర్యపోయారు నిజం చెప్పగానే నవ్వుకున్నారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల మూఢవిశ్వాసాలు బాగా తగ్గుతాయి. అందుకే సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రదర్శనలు ఇప్పిస్తున్నాం.

– మంత్రాలు చేతబడి బాణామతి ఉన్నాయంటే రూ.10 లక్షలిస్తాం బాణామతి, మంత్రాలు, చేతబడి ఉందనుకుంటే ఆనాడు రాజులు యుద్ధాలు ఎందుకు చేస్తారు? మంత్రాలతో శత్రువులను మట్టి కరిపించొచ్చుకదా మంత్రాలు, చేతబడి బాణామతి క్షుద్ర పూజలు ఉన్నాయని శాస్త్రీయంగా నిరూపిస్తే సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ తరపున రూ. 10 లక్షలు ఇవ్వడానికి సిద్ధం, మద్యపానం, గంజాయి, డ్రగ్స్ కి ప్రజలు దూరమై పిల్లల్ని చదివిస్తే మనలో ఎన్నో మార్పులు వస్తాయి.

# ఆయుష్మాన్, పి హెచ్ సి లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



వరంగల్, నవంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి ,ఆరోగ్య ఆయుష్మాన్ మందిరం పెరకవీరుడు ,మైలారంలను వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ సాధారణంగా చలికాలంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు, నిమోనియా, దగ్గు, జ్వరము, ముక్కు కారణము ,అస్తమ సంబంధిత వ్యాధులు మొదలగునవి వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున ప్రజలు తగ్గు జాగ్రత్తలు పాటించి వ్యాధులకు గురికాకుండా ఉండాలని తెలిపినారు. ఎవరికైనా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయంతో తగు చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు మొదలగు వాటికి క్షేత్రస్థాయి సిబ్బంది, వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు నిరంతరము సేవలందించి ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచడానికి తగు ఉన్నతమైన సేవలు అందించాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలని కోరినారు. మైలారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో పేషంట్లకు ఆరోగ్య సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించినారు. ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ ధర్మమును నిర్వర్తిస్తూ సమయపాలన పాటించాలని కోరినారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపైన చర్యలు ఉంటాయని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# మానుకోట పట్టణ అభివృద్ధి ని ప్రణాళిక భాద్ధంగా చేస్తా

## మహబూబాబాద్ శాసన సభ్యులు డా,, భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20(వుదయం ప్రతినిధి ):మహబూబాబాద్ మున్సిపల్ లోని 29 వ వార్డు లో 10 లక్షల రూపాయలు జనరల్ ఫండ్ నుండీ 1)ఎంఎల్ పార్టీ ఆఫీస్ నుండీ దర్శనం రామకృష్ణ ఇంటి వరకు సీసీ రోడ్ రూ,, 500000/– 2)నిరుడు వెంకటేశ్వర్లు ఇంటి నుండీ బస్టాండ్ రోడ్ కు రూపాయలు 500000/– లక్షలు డ్రన్స్ మరియు సీసీ రోడ్ నిధులతో జరిగే పనులను చెప్పట్టుటకు శంకస్థాపన కు ముఖ్య ఆతిది గా ఎమ్మెల్యే మురళీ నాయక్ ను ఆహ్వానం తెలిపినారు ఈ సందర్భంగా 29 వ వార్డు సభ్యులు సీపీఎం మున్సిపల్ ఫ్లొర్ లీడర్ సూర్నపు సోమయ్య ఆహ్వానం తెలిపి ముందుగా మాట్లాడుతూ ఎమ్మెల్యే సీడీఫ్ నిధుల నుండీ రూపాయలు 20 లక్షలు 29 వ వార్డు అభివృద్ధి కి ఇవ్వాలి అని కోరగా ఎమ్మెల్యే కేటాయిస్తానని తెలిపారు.మానుకోట లోని అన్ని వార్డ్ లలో అండర్ డ్రైనేజి నిర్మాణము కోసం సీఎం కీ నిధులు కోరగా సీఎం ఒప్పుకున్నారని అదేవిదంగా ఓఆర్ ఆర్ అవుటర్ రింగు రోడ్ నిర్మాణం కు డీపీర్ చేయిస్తానని అన్నారు.వార్డులో ని ఇంటర్నల్ రోడ్స్ సైడు డ్రైన్ నిర్మాణాలు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వైస్ చార్మెన్ మార్నెని వెంకన్న సీపీఎం టౌన్ కమిటీ సభ్యురాలు బేతమళ్ళ విజయ లక్ష్మి ప్రజానాట్యమండలి నాయకులు నూనె శ్రీనివాస్ , బోయిన సునీత, నాయిని శిరీష, జక్కుల చిన్న,కాంగ్రెస్ నాయకులు 14 వ వ వార్డు కౌన్సిలర్ పోతారాజు రాజు, నిమ్మల శ్రీనివాస్ కోప్షన్ సభ్యులు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిలా అధ్యక్షులు ఖలీల్, పాడిశాల వెంకన్న తప్పేట్ల రవి , లింగాలా విరస్వామి , శ్రీనివాస్ అక్కి ప్రశంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో మోసం చేస్తున్న బిఆర్ఎస్





సంగెం నవంబర్ 20 వుదయం ప్రతినిధిమండల కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాజకీయ దురుద్దేశంతోనే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని, వారు చెప్పే మాయ మాటలకు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతులను ఒప్పించి మామునూర్ ఎయిర్ పోర్ట్ కు క్లియరెన్స్ లకు కృషి చేయడం జరిగిందన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే టెక్స్టైల్ పార్కును సందర్శించి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేశానన్నారుగత ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చాలని, ఎన్నికల ముందు వచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మరెడ్డి మాట్లాడిన తీరు ప్రజలను తప్పు దారి పట్టించేలా ఉందని, ఒక ప్రణాళిక ప్రకారం విమర్శలు చేస్తున్నారని అన్నారు.టెక్స్ టైల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తున్నామని, ఆరోగ్య కేంద్రం మంజూరి చేయడమే కాకుండా, ప్రైమరీ స్కూల్ కూడా మంజూరైనదని తెలిపారు.టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన వారికి 863 ఇందిరమ్మ ఇండ్లను 43.51 కోట్లతో మంజూరు చేసామని, కూడా లే అవుట్స్ కి 2.17 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు.టెక్స్టైల్ పార్క్ ఆవరణలో వాటర్ లాగింగ్ అవుతుంది, అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే నాలా అభివృద్ధికి 160.92 కోట్లు ఒకేసారి మంజూరు చేయడం జరిగిందన్నారు.ఎయిర్ పోర్ట్ రావడం వల్ల పరిశ్రమలు వస్తాయని, దాని %జూ%చుట్టుపక్కల గ్రామాల్లో అభివృద్ధి చెందుతాయని, టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందని, గ్రామాలలోని నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి జనగం రమేష్, మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, ప్రధాన కార్యదర్శి భాషిపాక సదయ్య,సీనియర్ నాయకులు గుమ్మడి హరిబాబు, ఆగపాటి రాజు, పాషా,సంధ్యారాణి, శ్రీకర్, జున్న రాజమల్లు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ /(వుదయం ప్రతినిధి )డోర్నకల్ మండలంలో 5 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మార్వో కృష్ణవేణి,చైర్మన్ వీరన్న పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలో భాగంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆడబిడ్డలకు వరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీను,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుమేర్,ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ,మాదా శ్రీనివాస్,హనుమ,డిప్యూటీ తాసిల్దార్ వీరన్న,మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు,మైను పాషా తదితరులున్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**– టౌన్ సీఐ రాము**




కోదాడ టౌన్ నవంబర్ 20(వుదయం) స్థానిక బాలుర ఉన్నత పాఠశాల కోదాడ లో టౌన్ పోలీస్ శాఖ సారథ్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో సిఐ రాము, ఎస్సై సైదులు గంజాయి, కొకైన్, హెరాయిన్, నల్లమందు,డ్రగ్స్ లాంటి మత్తు కలిగించే మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మా ద క ద్రవ్యాలు అమ్మే ప్రదేశాల గురించి, మాదకద్రవ్యాలు వినియోగించే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే పోలీసు శాఖ వారికి 100 నెంబర్ కు,1093 కి తెలియజేయాలని తెలిపారు. విద్యార్థి దశలో, యువకులు మత్తు, మాద క ద్రవ్యాలను వినియోగించి ఆరోగ్యం,జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులను కుటుంబాలను నష్టాలు పాలు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ గారు, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఎస్కే కాజామీయా, ఎం.వి బ్రహ్మచారి పోలీసు శాఖ సిబ్బంది హుస్సేన్ గౌడ్, వెంకటరమణ, చారి, కోటి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డికి డీఆర్ యూసీసీ సభ్యుడి కృతజ్ఞతలు

ఖమ్మం నవంబర్ 20 (వుదయం ప్రతినిధి):ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో దక్షిణ మధ్య రైల్వే( సికింద్రాబాద్) డివిజనల్ యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డీఆర్ యూసీసీ) నామినేటెడ్ సభ్యుడిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన యరమల శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆయన.. ఎంపీ రఘురాం రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఉభయ జిల్లాల్లో రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడాలని.. స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పనకు రైల్వే బోర్డు సమావేశాల్లో చర్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కొత్తగూడెం నుంచి పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కోతకు వచ్చిన పంట పొలాల సంగతి ఏమిటి. సంగెం తూము లీకేజ్ నీళ్లను అరికట్టరా.

**సంగెం కాలువ ఆయకట్టు రైతుల ఆవేదన.**



ఖానాపురం నవంబర్ 20 వుదయం ప్రతినిది.ఆరుగాలం కష్టపడి పంటలు పండించె రైతన్నలు తీరా పంట పొలాలు కోసే టైముకు సంగెం తూము లీకేజీతో కాలువలో నీరు ప్రవహించడంతో పంట పొలాలు కోత మిషన్ల ద్వారా వరి పంట పొలాలను కోసే పరిస్థితి లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయకట్టు రైతులు మాట్లాడుతూ తక్షణమే సంగెం తూము లీకేజీ నీటిని బయటికి రాకుండా కాలువలో మొరం పోసి అరికట్టాలని ఆయకట్టు రైతులు ఇరిగేషన్ శాఖ అధికారులను కోరుతున్నారు. ఇట్టి విషయమై ఇరిగేషన్ డీఈ రమేష్ ని వివరణ కోరగా సంగెం తూమును గత వారం రోజుల క్రితమే బంద్ చేశామని తెలుపుతూ,సంగెం తూము లీకేజీ నీరు బయటికి రాకుండా జెసిబి సహాయంతో కాలువలో మొరం పోశామని తెలుపుతూ కాలువలో అడ్డంగా పోసిన మొరాన్ని ఎవరో గండి పెట్టారని తెలుపుతూ తక్షణమే గురువారం లీకేజీ నీరు బయటకు రాకుండా మరలా జెసిబి సహాయంతో మొరం పోసి మరమతులు చేస్తామని ఆయకట్టు రైతులకు ఇరిగేషన్ డిఈ తెలిపారు.

## పుట్ట మధు సమక్షంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బి ఆర్ ఎస్ పార్టీలో చేలిక



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 20(వుదయం ప్రతినిధి) పలిమెల మండల బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కలుగూరి వెంకటయ్య బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో భీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పలిమేల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి,యూత్ అధ్యక్షుడు లంగారి రవీందర్, నాయకులు జక్కు రాకేష్, శ్రీపతి బాపు,తిరుపతి రాజబాపు దుర్గారావు సూరిబాబు రామూర్తి నారాయణ సమ్మిరెడ్డి పోచమల్లు బాలు సమ్మయ్య మహిళా నాయకురాలు కేదారి గీత బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ప్రత్యేక తరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20( వుదయం ):ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హై స్కూల్ లో జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 (%ూూ% 1)ఫలితాలను విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను కష్టపడి చదవాలని వారన్నారు డిసెంబర్ నెల ఆఖరి వరకు సిలబస్ పూర్తి చేయాలని వారు కోరారు విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ పాఠశాలకు గైర్హాజరు కాకూడదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు విద్యదేవి పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన బాలల హక్కుల వారోత్సవాలు

సంగెం నవంబర్ 20 వుదయం ప్రతినిధి ఆటోనగర్ లోని వరంగల్ బాలుర పరిశీలక గృహంలో నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవధికార సంస్థ యం. సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుర పరిశీలక గృహంలోని బాలురకు కోకో, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, క్యారమ్స్ తదితర ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పిల్లలలోని మెలకువలను, నైపుణ్యాలను వెలికి తీసేందుకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో బాలూర అందరూ మంచి ఉత్సాహంతో చక్కటి ప్రదర్శన కనబరిచారని అభినందించారు. గృహంలోని బాలురందరకు మెమొంటోలు, సర్టిఫికెట్లు బహుమతులను అందజేశారు. చదువుతోపాటు ఆటలలో కోటి తత్వాన్ని ప్రదర్శించి, నైపుణ్యాలను కనబరిచి గెలుపే లక్ష్యంగా సాగిపోవాలని సూచించారు. గెలుపు కొరకు అడ్డదారులు వెతక రాదని తెలిపారు.



చట్ట వ్యతిరేకమైన పనులను మానివేసి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని సూచించారు. తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. బాలుర పరిశీలక గృహంలో ఎటువంటి సహాయ సహకారాలకైనను బాలురు ఎవరైనానూ న్యాయ సహకారాలకైనను బాధలు ఎవరైనా సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అన్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే, వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి డి. రాజమణి, సి డబ్ల్యూ సి చైర్పర్సన్ వసుధ, వరంగల్ డిసిపిఓ రాజు, ఓం సూపర్డెంట్ వి. శ్రీదేవి, జువైనల్ బోర్డు మెంబర్లు యం. సుభాష్, డాక్టర్ గోపిక రాణి, ఓం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి,పూజలు



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 20వుదయం ప్రతినిధి,దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండ సురేఖ, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.
రాజన్న దర్శనానికి ముందు ఆలయ అభివృద్ధి కోసం రూ. 76 కోట్లతో చేపట్టే పనులకు రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ధర్మగుండం వద్ద పూజలు నిర్వహించి అభివృద్ధి ప్రణాళికల వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. పురోహితులు ఆలయ స్థల పురాణాన్ని వివరిస్తూ, అభివృద్ధి పనుల గురించి అధికారులు సమాచారం అందించారు.

## సంక్షేమ పథకాలపై ప్రజా పాలన కళాయాత్ర



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20(వుదయం ప్రతినిధి ):ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతోమహబూబాబాద్ మండలం రెడ్యాల అంబేద్కర్ సెంటర్, కంబాలపల్లి, కురవి మండలం తిరుమలాపురం, మోదుగుల గూడెం, తొర్రూరు మండలం అన్నారం చౌరస్తా, చింతలపల్లి,అమ్మాపురం గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనర్సయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ దివ్యాంగుల సాధికరత అవార్డు-2024



జగిత్యాల నవంబర్ 20( వుదయం విలేకరి): దివ్యాంగ వ్యక్తుల నుండి మరియు దివ్యాంగుల కొరకు పని చేస్తున్న సంస్థల నుండి ఈ క్రింది విభాగలకు దరఖాస్తులను సంబంధించిన శాఖ ఆహ్వానిస్తుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను బుధవారం ఒక పత్రిక ప్రకటనలో వెల్లడించారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### పి. సి. సి కార్యదర్శి కొండేటి మల్లయ్య



సాగర్ నియోజకవర్గం నవంబర్ 20, (వుదయం ప్రతినిధి ) హాలియా పట్టణంలోని బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లొ నకిరేకంటి సైదులు మాదిగ సమన్వయకర్తగా నిర్వహించిన అనుముల మండలంలో మాదిగల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య, హాజరై కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23 ఆదివారం నాడు నల్గొండ పట్టణంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో మాదిగ ఉద్యోగులు, మేధావులు, మహిళలు,యువకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్న శ్రీరాములు మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల సైదులుమాదిగ,ఎడవల్లి సోమశేఖర్, బందిలి పెద్ద సైదులు, బూడిద విజయ్, తక్కలపల్లి సైదులు, ఊర వెంకటయ్య,గార్లపాటి శేఖర్, ఇరిగి రామయ్య, పేర్ల బాలు,ముదిగొండ వెంకటేశ్వర్లు,కొండ కొండలు,నకిరేకంటి లక్ష్మయ్య, బొంగరాల యేసు రాజు,శేఖర్,నాగేష్, కొండల్, మాజీ ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ హాజరయ్యారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన: ఎమ్మెల్సీ..ఎమ్మెల్యే



(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి )అయిజ: జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ టీచర్స్ కాలనీ లో సివిల్ కాంట్రాక్టర్ జాహిర్ భాష (50) గుండెపోటుతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,ఎమ్మెల్యే విజయుడు బుధవారం వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు వావిలాల రంగ రెడ్డి, నరసింహా రెడ్డి, బిఆర్ ఎస్. పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న: ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి..ఎమ్మెల్యే విజయుడు





(అలంపూర్ నవంబర్ 20 వుదయం (ప్రతినిధి )అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అడ్వకేట్ వేమారెడ్డి గెస్ట్ హౌస్ నందు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మున్సిపాలిటీ కేంద్రంలోని, మండల పరిధిలోని గ్రామాల్లో పలు సమస్యలపై, అభివృద్ధి పట్ల మాట్లాడారు.అయిజ పట్టణ కేంద్రంలో ముఖ్యంగా నూతనంగా నిర్వహిస్తున్న 30 పడకల ఆసుపత్రిని పరిశీలిస్తు ఈ ఆస్పత్రిలో వైద్యులు వైద్యం ఎలా నిర్వహిస్తున్నారో రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు సరైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే స్థానికులు స్థానిక శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం వెనకాల ఉన్న దర్గా సమీపంలో వాగు పై వంతెన నిర్మించాలని వారు కోరగా దానికి వారు స్పందిస్తూ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి నిధులు సమకూర్చి వంతెన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన వారితో తెలిపారు.అనంతరం కాంగ్రెస్ ముఖ్య నాయకులు కిష్టాపురం గ్రామానికి చెందిన తూర్పుంటి గొల్ల మద్దిలేటి ఎమ్మెల్సీ చల్లా , ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్లు, సింగిల్ విండో అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్లు,కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, మాజీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీలు ,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ జన్మదినోత్సవం సంబరాలు:

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న



అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి)అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయిజ మండల అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా ఏఐసిసి కార్యదర్శి, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ కి కేక్ కటింగ్ చేసి జన్మదినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ జన్మదినోత్సవం సంబరాలు:

## ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించిన:ఎమ్ పి డి ఓ.వెంకటయ్య



(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి)అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరుగుచున్న సర్వేను ఎమ్ పి డి ఓ.వెంకటయ్య బుధవారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ గ్రామంలో ఇద్దరు ఎనిమరేటర్లు డాటా సేకరణ చేయుచున్నారని, దాదాపుగా 80% సర్వే పూర్తి కావడం జరిగిందని తెలిపారు. మిగిలినవి రెండు రోజుల్లో పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. అందరు కూడా విధిగా ఎనిమరేటర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం, డాక్యుమెంట్లు చూపించగలరని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఈ సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రెవెన్యూ ప్లాంటేషన్లను తనిఖీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎనిమరేటర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎడ్లను తరలిస్తున్న వాహనాన్ని పెట్టుకున్న నిజాంసాగర్ ఎస్సై

నిజామాబాద్ రూరల్, నవంబర్ 20(ఎ.ఎం.ఎస్): పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అక్రమంగా ఎడ్లను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ తెలిపారు. పెట్రోలింగ్ చేస్తుండగా బోధన్ ప్రాంతం నుంచి జహీరాబాద్ ప్రాంతానికి వెళ్తున్న ఓ ఐచర్లో వాహనంలో అక్రమంగా 27 ఎడ్లను తరలిస్తున్నారు. దీంతో మండలంలోని సుల్తాన్నగర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. ఎద్దులను గోశాలకు తరలించామని చెప్పారు

## చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయక్



సంగెం నవంబర్ 20 వుదయం ప్రతినిధి నెక్కొండ మండలంలోని పెద్ద కొర్పోల్ గ్రామానికి చెందిన ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ కాజా మనవరాలు అలహా పుట్టినరోజు వేడుకలకు నర్సంపేట కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తెలంగాణ శ్రీనివాస్ నాయక్ పాల్గొని చిన్నారి నిండు నూరేళ్లు జీవించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ వార్డ్ మెంబర్ నార్లపురం రాజు, కుమారస్వామి, శంకరయ్య, మౌలానా, అన్వర్, మేడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### .జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.



కోదాడ నవంబర్ 20 (వుదయం) ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ రైతులకు సూచించారు. బుధవారం కోదాడ పిఏసిఎస్ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు పంటను తీసుకుని వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టుకుని మంచిగా సహకరిస్తున్నారని అన్నారు. జిల్లావ్యాప్తంగా 60 వేల ఎంటీ లకు పైగా ధాన్యం కొనుగోలు చేసామన్నారు. రైతులకు కూడా వారి నగదు బ్యాంకులలో నమోదు చేయడం జరుగుతుంది అన్నారు. మండల స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. తాసిల్దార్ ,ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారిని, పోలీసులు, ఐకెపి సెంటర్ ఉంటే ఏపీఎం, లేక పిఏసిఎస్ ఉంటేవాటికిసంబంధించిన వారితో కలిపి ఒక కమిటీని ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఆ కమిటీ సభ్యులు మండలంలోఉన్నసమస్యలను పరిష్కరించాలి అని వారికి ముందోస్తు ఆదేశాలు ఉన్నాయి అన్నారు. జిల్లాలో కూడా సంబంధించిన అధికారులతో డైలీ వీడియో కాన్ఫరెన్స్ గాని, టెలి కాన్ఫరెన్స్ గాని తీసుకుని ఆ మండలంలో ధాన్యం కొనుగోలు సజావుగా సాగే విధంగా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా సాగడం కోసం అన్ని ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. ముందుగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఆరబోసుకోవడానికి స్థలం సరిపోడం లేదని ఎక్కడ ఆరబోసుకోవాలో అర్థం కాని పరిస్థితి అనీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కరిస్తామని మరికొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పిఏసిఎస్ సిబ్బందిని టక్ షీట్ల గురించిఅడిగితెలుసుకున్నారు. అనంతరం చిమిర్యాల పిఏసిఎస్ ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ముందుగా మండల పరిధిలోని అల్వాల్ పురం గ్రామంలో ఉన్నవెంచర్నుపరిశీలించారు. ఈకార్యక్రమంలోఆర్డీవోసూర్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కొత్త రఘుపతి, ఏఓ రజని, సిఈఓలుకృష్ణ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కంపోస్టు ఎరువును నర్సరీ, పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు వినియోగించాలి



బెల్లంపల్లి, నవంబరు20 (వుదయం ప్రతినిధి)తాండూర్ మండలంలోని నీలయపల్లె, మాదారం, మాదారం 3 ఇన్క్లైన్ గ్రామ పంచాయతీ లను ఎంపీఓ అనిల్ కుమార్ సందర్శించారు. ఆయా గ్రామాల్లోని సెగ్రిగేషన్ షెడ్ లోని కంపోస్టు ఎరువు తాయారు విధానం పరిశీలించారు. కంపోస్టు ఎరువును నర్సరీ, పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు వినియోగించాలని, అలాగే కంపోస్ట్ ఎరువును విక్రయించి ఆ డబ్బులను గ్రామ పంచాయతీ సాధారణ నిధిలో జమచేయాలని కార్యదర్శులకు సూచించారు.గ్రామంలో రోడ్లపై ప్లెస్టిక్ లేకుండా పారిశుద్ధ్యం పనులు చేపట్టి మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. గ్రామాన్ని పారిశుధ్య గ్రామంగా నిలిపేందుకు గ్రామస్తులు కూడా సహకరించేలా వారిలో పరిశుభ్రత పట్ల అవగాహన తీసుకురావాలన్నారు.

అనంతరం ఎం వి కె 5 గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మద్యాహబోజనాన్ని తనిఖీ చేశారు.

## కమ్యూటేషన్ పెన్షన్ పై హైకోర్టు ఊరట ఉత్తర్వులు...

కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కమ్యూటేషన్ వాల్యు పెన్షన్ రికవరీ పెన్షనర్ల అందరికీ నిలుపుదల చేయాలని బుధవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు ఈ ఉత్తర్వుల ప్రకారం 11 సంవత్సరాల మూడు నెలలు రిటైర్మెంట్ సర్వీసు ఉండి సివిపి రికవరీ అవుతున్న వారికి కోర్టు ఉత్తర్వులతో సంబంధం లేకుండా సివిపి నిలుపుదల చేయమని బుధవారం రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని దీని ప్రకారం పెన్షనర్లు ఎవరు కూడా ఈరోజు నుండి కోర్టుకు వెళ్లవలసిన అవసరం లేదని ఆ సర్వీసు ఉన్న అందరికీ నేటి ఉత్తర్వులు వర్తిస్తాయని హరి ఆశోక్ కుమార్ పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు

## కల్లెడ నుండి గుట్రాజ్ పల్లి వరకు 4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలన

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్







కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ నుండి లక్ష్మీపూర్ గుట్రాజ్ పల్లె వరకు కొనసాగుతున్న బ్రిడ్జి పనులను బుధవారం పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ త్వరితగతిన బ్రిడ్జి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు ఈకార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ పిల్లల దినోత్సవం...




కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకుస్థానిక ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ పిల్లల దినోత్సవం జరుపుకున్నారు ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలను ఏ రూపంలోనైనా సేవించరాదని అది చట్టరీత్యా నేరమని తెలిపారు అలాగే ఇంటర్నెట్ వనరులను దేశాభివృద్ధికి వ్యక్తిగత అభివృద్ధికి వాడాలని అంతేతప్ప చెడు పనులకు వాడరాధాన్ని కోరారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేర్పించారు ప్రతి విద్యార్థి చక్కటి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని మత్తు పదార్థాల రవాణా ఇంటర్నెట్ వనరులను జాగ్రత్తగా వాడుకోవడం ప్రతిజ్ఞ యొక్క సారాంశం అని తెలిపారు సోషల్ మీడియాలో ఎక్కువ సమయం వృధా చేయకుండా చక్కగా శ్రద్ధతో చదువుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ పాలకులు కొక్కుల సురేందర్ ఎన్సిసి అధికారి పార్లపల్లి రాజు సాయి మధుకర్ గోవర్ధన్ కందుకూరు శ్రీనివాస్ బోధ నేతల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ వెస్ట్, నవంబర్ 20(వుదయం విలేఖరి)ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు.బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర వాహనాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూఈ కార్యక్రమాలు నిర్వహణకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా ....పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. ఒక్కో కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా నిర్వహించలచాలని తెలిపారు. కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ఆ ప్రకారమే ప్రదర్శనల ప్రణాళిక రూపొందించామని, ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు.ఈనెల 28వ తేదీన, డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు, ఆలేఖ్య కళా బృందాలచే జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పా టు చేయబోతున్నట్లు తెలిపారు.టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలని, ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏదేని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో ఆయుబ్ అలీ, టీఎస్సెస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



బెల్లంపల్లి, నవంబరు20 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కార్యచరణ ప్రకారంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాలబస్తీలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లోని కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎస్.కంపెనీ పై జిల్లా కలెక్టర్ సంతోష్ కి పిర్యాదు చేసిన: ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొండేరు, జింకలపల్లి, షేక్ పల్లి గ్రామాల ప్రజలు





(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లో ఎమ్మెల్యే చల్లావెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు అద్వర్యం లో కొండేరు,జింకలపల్లి,షేక్ పల్లి గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్ కు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎన్ఎన్. కంపెనీ వెదజల్లుతున్న విషపూరితమైన కాలుష్యాన్ని నివారించాలనీ,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కంపెనీ యాజమాన్యంపై చర్యతీసుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజేయుడు జిల్లా కలెక్టర్ సంతోష్ ని కోరారు.మా జీవించేహక్కును కాలరాస్తున్న కంపెనీని శాశ్వతంగా మూసివేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. వారు చెప్పిన విషయాలు పరిశీలించి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఉమ్మడి మండల తాజా మాజీ ఎంపిపి భర్త శ్రీధర్ రెడ్డి, మూడు గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ ఈదన్న, సత్య రెడ్డి, కోటిరెడ్డి, శేషు, వీరబాబు,లక్సన్న, తిరుమల చారీ, భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 23 బూత్ భూత్ కమిటీ పూర్తి చేసిన

(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి)అయిజ మండలం పరిధిలో గల 23 బూత్ భూత్ కమిటీ ని మండల అధ్యక్షులు గోపాల కృష్ణ పూర్తి స్థాయిలో చేశారు. ఇట్టి కార్యక్రమానకి ముఖ్య అతిథులు గా రాష్ట్ర ఓబీసీ మోర్చా పోగ్రామ్ కొకన్వీనర్.జంగంనాగమల్లయ్య. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడి కొండ భీమ్ సేన్ రావ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోపాల కృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన మెంబర్షిప్ డ్రైవ్లో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ వారి వారి భూత్ లలో అధ్యక్షులుగానియమించి 23 భూత్ కమిటీ లను వేయడం జరిగింది. మిగతా కమిటీలను త్వరతిన పూర్తి చేసి మండల పరిధిలో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఉప అధ్యక్షులు లక్ష్మణ్.గౌడ్ మండల క్రియాశీల సభ్యత్వ ఇంచార్జ్ మహేష్ .రాజపురం జనార్దన్




వివిధ భూత్ అధ్యక్షులు కురపల్లి భీమన్న దేవ బండ రామకృష్ణ హనుమంతు జనార్ధన్ భీమ్ రెడ్డి మల్లేష్ హుస్సేన్ రామ్ రామాంజనేయులు నాగరాజు రాజశేఖర్ వీరేష్ చిన్న వెంకటస్వామి అశోక్ గురుస్వామి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి విలేకరి రమేష్ ను పరామర్శించిన ఐ జె యూ నాయకులు



వలిగొండ ,నవంబర్20(వుదయం ప్రతినిధి): వలిగొండ మండల సాక్షి దినపత్రిక విలేకరి శివనాధుల రమేష్ కు ఇటీవల ముఖ్యమంత్రి పాదయాత్రలో జరిగిన తోపులాటలో గాయాలయ్యాయి. బుధవారం టి డబ్ల్యు జే (ఐ జే యు )జిల్లా అధ్యక్షులు ఎంబ నరసింహ ఆధ్వర్యంలో రమేష్ ను పరామర్శించడం జరిగింది .ఆయన వెంట టిడబ్ల్యుజే ఐజేయు మండల అధ్యక్షులు పనుమ టి దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు దూలం శ్రీనివాస్, వెంకటేష్, సంపత్,మైసయ్య, మధుబాబు,బాలరాజు తదితరులు ఉన్నారు.

## యోగ శిక్షకులుగా తుల్జాపూర్ మౌనిక నియామకం

జుక్కల్, నవంబర్ 20(ఎ.ఎం.ఎస్): ఆయుష్ శాఖలో యోగా ఇన్ స్పెక్టర్ల నియామకాల ఫలితాలు విడుదల కావడంతో బుధవారం జుక్కల్ పెద్ద ఏడ్గి గ్రామానికి చెందిన తుల్జాపూర్ మౌనిక నియామకం అయ్యారు. వీరు యోగా తేరపిస్టుగా, యోగ శిక్షకులుగా అనుభవం ఉండటంతో వీరి నియామకం జరిగింది. యోగ ద్వారా ప్రజలకు ఆరోగ్యాన్ని ప్రసాదించడవే కాకుండా, నిస్వార్ధంగా తాము యోగ సేవలను ప్రజలకు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. వీరి నియామకం పట్ల జుక్కల్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జన గణనకు విధిగా సహకరించాలి...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ కులాల జన గణనకు ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జనాభా గనణ కోసం వచ్చిన ఉద్యోగులకు కృష్ణారావు కుటుంబ వివరాలను అందజేశారు రాజకీయ ఉద్యోగాలలో బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని జువ్వాడి కృష్ణారావు అన్నారు

## ప్రపంచ వ్యాప్తంగా యుఎంటి యుబిఐటి సంబరాలు..

దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పూర్తి...
ఐదు లక్షల మొక్కలు నాటిన యూబిట్ సభ్యులు




కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) ప్రపంచ వ్యాప్తంగా యుఎంటి యుబిఐటి సంస్థ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మొక్కలు నాటడం పేదవారికి ఆర్థిక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు యునిటీ మెటా టోకెన్స్ క్రిప్టో కరెన్సీ సంస్థ అధినేత బ్రిజ్ మోహన్ సింగ్ ఆదేశాల మేరకు కటుకం మురళి ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేదలకు దుప్పట్లు భోజనం ప్యాకెట్లు నీళ్ల బాటిల్ లు అందజేశారు కోరుట్ల పట్టణంలో యూబిట్ సభ్యుల ఆధ్వర్యంలో పేదలకు భిక్షాటన చేసే వారికి ఆహారాన్ని చద్దర్లు బ్లాంకెట్లు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో హనుమండ్ల శివ గణేష్ కైరంకొండ రాజగంగాధర్ అందే రమేష్ గోనె శ్రీహరి ఊటుపల్లి రవి అబుజ ప్రసాద్ చేన్న విద్యాసాగర్ కటుకం ప్రభాకర్ మిట్టపల్లి మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కొమిరెడ్డి జ్యోతక్క సేవలు చిరస్మరణీయం... కాంగ్రెస్ పార్టీ నాయకులు...



మెట్ పల్లి నవంబర్ 20 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క పెద్ద కర్మ కార్యక్రమంలో భాగంగా వీఆర్ఏ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో జ్యోతక్క చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్ పల్లి ప్రాంత ప్రజలకు కొమిరెడ్డి రాములు జ్యోతి అందించిన సేవలు ప్రజలు ఎప్పటికి మర్చిపోరని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందె భవిత రాణి రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ వెంకట గిరి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ యండి మెహబూబ్ ఖాన్ కల్లెడ గంగాధర్ తోగిటి నాగరాజు బైండ్ల శ్రీకాంత్ యండి జాఫర్ సింగరపు అశోక్ ముద్దం ప్రశాంత్ యండి మాజీద్ కోరే రాజ్ కుమార్ నల్లూరి సాగర్ అమ్మల పవన్ యండి సమీర్ సర్కార్ కనుక దినేష్ దాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ పోలీసుల అదుపులో గిరిజన నేతలు

రాజేంద్రనగర్, నవంబర్ 20(ఎ.ఎం.ఎస్): పోలీసులను అడ్డం పెట్టుకొని ఎన్ని రోజులు అక్రమ నిర్బంధాలను చేస్తారని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాంబల్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం ఉదయం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రసోయ్ హోటల్ వద్ద ఉన్న రాంబల్ నాయక్, వి. చందర్ నాయక్ తదితరులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చలో లగచర్ల కార్యక్రమం సందర్భంగా ఎల్ హెచ్ పీఎస్ పిలుపునిచ్చింది.

## వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వికాస్ రావు...



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు జలంధర్ రెడ్డి కుమారుడు వివాహం కోరుట్ల పట్టణ సంఘంలో **గల లక్ష్మీశ్రీ** గార్డెన్లో బుధవారం జరగగా ఇట్టి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చిన్నమనేని వికాన్ రావు ఈ కార్యక్రమంలో చెన్నమనేని వికాస్ రావుతో పాటు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు దశరథ రెడ్డి అనిల్ విజయరావు శ్రీనివాన్ శేఖర్ ఆనంద్ సత్యం తదితరులు పాల్గొన్నారు

## ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కుమార్**



(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి): అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో పాత బస్టాండు సమీపంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మధు కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా ఏఐసిసి కార్యదర్శి, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ కి కేక్ కటింగ్ చేసి జన్మదినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రానేమ్మ, గిత్తల దేవ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సులోచనమ్మ ,ఆర్. శ్రీధర్, కృష్ణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**–హాజరైన సి ఐ. టాటాబాబు**




(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి) వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్ వి. ఫౌండేషన్, మరియు ఎచ్ ఎమ్. ఆధ్వర్యంలో''అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పురపాలక లో ర్యాలీ చేశారు. అనంతరం పాఠశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా శాంతినగర్ సి ఐ. టాటా బాబు హాజరై పిల్లలకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఉన్నత చదువులు, బాల్యవివహాలు,చట్టాలు,షోషల్ మీడియా,మొబైల్ వాడకం మొదలగు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అలాగే పురపాలక కమిషనర్ రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని చదవాలని,చేడు వేసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎమ్ ఈ ఓ. నర్సింహ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన ప్రకారంగా చదువుకుంటే వారు భవిష్యత్ లో సొంత నిర్ణయాలు తీసుకొని మంచి స్థాయిలో ఉంటారన్నారు.

ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎమ్. వెంకటేశ్వర రావు,ఎమ్ వి. ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హానిమిరెడ్డి, సి ఆర్ పి ఎఫ్. సభ్యులు నర్సింహులు, సుధాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు పాల్గొన్న

**-జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



(గద్వాల నవంబర్ 20 వుదయం ప్రతినిధి) విద్యార్థులు పాఠనాశక్తి పెంచుకోవడం వల్ల మంచి ఆలోచన కలుగుతుందని దానివల్ల మెరుగైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపిఓ శ్యాంసుందర్ తో కలిసి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ బలోపేతానికి గ్రామపంచాయతీల నుండి వచ్చే సెస్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతర ప్రాంతాలలో మున్సిపాలిటీలలో గ్రంథాలయాలు అన్ని సౌకర్యాలతో కూడుకున్నవని ఇక్కడ గ్రంథాలయ ఏర్పాటు చేస్తే అన్ని ఏర్పాట్లు ఉండేలా కృషి చేస్తామన్నారు. ప్రత్యేకంగా పాఠకులకు గదులు రికార్డు గది ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. గతంలో గ్రంథాలయాలలో దినపత్రికలు నవలలు మాత్రమే ఉండేవని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలుసుకునే వారమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు వారికి కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉంచడం వల్ల వారు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధిస్తారని ఎందుకు తగినట్లుగా విద్యపై ఆసక్తి గల దాతలను అన్వేషించి పుస్తకాలు సమకూర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు చదవడం పట్ల ఆసక్తి అలవరిస్తే వారికి మంచి ఆలోచనలు కలుగుతాయని దాంతో సరైన నిర్ణయం తీసుకునేందుకు వీలుంటుందని అన్నారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఉదయం పత్రికలు చూసే ఓపిక తక్కువ అయిందని ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి వరకు మొబైల్ ఫోన్లు వాడకం పెరిగిపోయిందన్నారు. మొబైల్ ఫోన్లను వాడవచ్చు కానీ అందులో విద్యకు సంబంధించిన సమాచారం సేకరించి చదువుకు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోపాటు సంస్కారం ఉండాలని సంస్కారం లేని చదువు వ్యర్థమని అన్నారు. ఎందుకు భాస్కర శతకంలోని ఒక పద్యాన్ని వినిపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన వ్యాసరచన తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కార్యదర్శి శ్యాంసుందర్, గ్రంథాలయ కార్యదర్శి రామాంజనేయులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంభీర్ పూర్ కు గతంలో మాదిరిగా బస్సులను పున ప్రారంభించాలి...

-డీఎం కు వినతి పత్రం సమర్పించిన గంభీర్పూర్ గ్రామస్తులు...



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నుండి గంభీర్పూర్ గ్రామానికి గతంలో రెండు బస్సులు నడిచేవి కానీ ప్రస్తుతం ఆ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు విద్యార్థులు మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోరుట్ల నుండి గంభీర్పూర్ కు గతంలో నడిచిన విధంగా రెండు బస్సులను అదే టైమ్ కు అదేవిధంగా ప్రారంభించాలని కోరుతూ కోరుట్ల డిపో మేనేజర్ (డిఎం) కు వినతి పత్రం సమర్పించినట్లు అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే బస్సును పున ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామని తెలిపినట్లు గంభీర్పూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు దాసరి జలంధర్ మహేష్ లు తెలిపారు ఈ కార్యక్రమంలో గంభీర్పూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు దాసరి జలంధర్ మహేష్ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు

## కొమిరెడ్డి జ్యోతక్క సేవలు చిరస్మరణీయం...

-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి నవంబర్ 20 (వుదయం విలేఖరి) మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ద్వాదశ దిన కర్మ బుధవారం నిర్వహించగా వీటి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని జ్యోతక్క చిత్రపటానికి పూల చల్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మెట్ పల్లి ప్రాంత ప్రజలకు కొమిరెడ్డి రాములు జ్యోతక్క అందించిన సేవలు ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు కొమిరెడ్డి జ్యోతక్క కుటుంబ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన చెన్నమనేని వికాస్ రావు



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా యువమోర్చా నాయకులు మల్యాల మారుతి తాత మల్యాల సాయి భూమయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాసరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శలో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావుతో పాటు బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వరరావు పిడుగు ఆనంద రెడ్డి కాసోజు ప్రతాప్ కథలాపూర్ మహేష్ ముంజ వీరేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మార్కండేయ గుడి నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న విద్యాసాగర్ రావు



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీ మార్కండేయ స్వామి గుడి నిర్మాణ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం జగద్గురు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో జరగగా పార్టీ పూజా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల విద్యాసాగర్ తో పాటు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## టాస్కా పోరాట ఫలితంగా వృద్ధుల సంరక్షణ పాలసీ...

**-సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీ నీ రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కోరుట్ల డివిజన్ అసోసియేషన్ రూపొందించిన సీనియర్ సిటిజన్ల చట్టం పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు ఆరుగురు వృద్ధుల కేసుల్లో కొడుకులకు కోడళ్లకు కౌన్సెలింగ్ చేసి పరిష్కరించారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు తల్లిదండ్రులు వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టు కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు ఫలితంగా ఈ నెల 16 న కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీ ని రూపొందించడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని అలాగే వృద్ధుల సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తామని వెల్లడించారన్నారు జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని వివరించారు ఈకార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ రాజేశ్వర్ గంగారాం డివిజన్ మండల గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు...




కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు మల్యాల మారుతి పిడుగు ఆనంద్ రెడ్డి గడ్డం జీవన్ రెడ్డి లను కథలాపూర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో ప్రజలను ప్రక్షోవ పట్టిస్తున్నారని రైతులకు పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీలు రైతు భరోసా వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతూ ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టుల పేరుతో అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడుకుల గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు మల్యాల మారుతి పిడుగు ఆనంద రెడ్డి గడ్డం జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్..




కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) వేములవాడ నియోజకవర్గంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కోరుట్ల కు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులను కోరుట్ల పోలీసులు మంగళవారం అర్ధరాత్రి ముందస్తు అరెస్టులు చేసి నిర్బంధించడం జరిగింది ఈసందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి ఇప్పుడు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా రైతు భరోసా ఇవ్వకుండా వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వకుండా సమాజంలో ఏ ఒక్క వర్గానికి కూడా మేలు చేయకుండా మోసం చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న రోజులలో ప్రజలు ఓటు తో బుద్ధి చెప్తారని అన్నారు ఈకార్యక్రమంలో దారిశెట్టి రాజేష్ తో పాటు నాగుల పేట మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డీ కల్లూరు మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య సర్పంచులు నూతిపెల్లి ముత్తయ్య చెప్యాల నర్సయ్య రాజనర్సయ్య గడిగొప్పుల గోపాల్ ఫహీమ్ అతిక్ కోరేపు రవి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి భగవద్గీత పఠన పోటీలు....

కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) గీతా జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఈ సంవత్సరం శ్రీమద్ భగవద్గీత ఆత్మ సమయమ యోగం ఆరవ అధ్యాయం పై పోటీలు నిర్వహింపబడును అదేవిధంగా 18 అధ్యాయాలు పూర్తిగా వచ్చిన వారికి కూడా పోటీలు నిర్వహించబడును 6 7 తరగతి మొదటి గ్రూపు 8 9 తరగతి రెండవ గ్రూపు గా విభజించి 6వ అధ్యాయం ఆత్మ సమయమ యోగం పై పోటీలు నవంబర్ 29వ తేదీ 2024 రోజున జడ్పీ బాలికల హైస్కూలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర కల్లూరు రోడ్ కోరుట్ల లో నిర్వహించబడును అదే విధంగా 18 అధ్యాయాలు 700 శ్లోకాలు వచ్చిన ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు వారికి మూడవ గ్రూపుగా 18 సంవత్సరాలుపై ఉన్నవారి నాలుగు గ్రూపుగా విభజించి పోటీలు నిర్వహించబడును అందరికి కూడా ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లు ఇవ్వబడును కావున తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీమద్ భగవద్గీత నేర్పించి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు కరీంనగర్ వరంగల్ తిరుమల తిరుపతి దేవస్థాన కార్యక్రమ నిర్వాహకులు ఆర్ కృష్ణమూర్తి జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్ జిల్లా సెల్ నంబర్ 9885176157 9441790725 లలో సంప్రదించగలరు

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పి



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాములు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

# వారి ధాన్యం కొనుగోలు సెంటర్ల పరిశీలన...

## జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత





కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) బుధవారం జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆకస్మికంగా తనికి చేసి ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడలని అధికారులను ఆదేశించారు ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులను సూచించారు తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశాలు జారి చేశారు గొల్లపల్లి మండలంలోని ఇబ్రహిమ్ నగర్ గొల్లపల్లి చిల్వకోడూర్ రాయికల్ మండలం లోని అయోధ్య భూపతిపూర్ బోర్నపల్లీ కిష్టంపేట ఒడ్డె లింగాపూర్ చింతలూర్ పేస్ కొనుగోలు కేంద్రాలు రాయికల్ ఏఎంసి సెంటర్ను సందర్శించారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటులో తగు జాగ్రత్తలు తీసుకోవాలి...

## అదనపు కలెక్టర్ బిఎస్ లత



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నిర్వహించిన జిల్లా సహకార అభివృద్ధి మండలి (డిసిడిసి) తొలి సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆర్థికంగా పరిపుష్టంగా ఉండే విధంగా ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపాలన్నారు అనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గౌతంరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో పాటు మత్స్య గొర్రెల పెంపకం దారుల సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ జిల్లాలో సహకార సంఘాల పనితీరును వివరించారు అనంతరం నాబార్డ్ డిఎం దిలీప్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల అభివృద్ధికి నాబార్డ్ తోడ్పాటునందిస్తుందన్నారు సమావేశంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో కె సత్యనారాయణ రావు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ వి ఎల్ మనోహర్ జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ వి భారతి జిల్లా వ్యవసాయ అధికారి రాంచందర్ పాల్గొన్నారు

# నవంబర్ 22 న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



(గద్వాల నవంబర్ 20 వుదయం ప్రతినిధి) సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి పరిస్థితులను తెలుసుకోవడానికి బీసీ కమిషన్ చైర్మన్ వారి సభ్యులు ఈనెల 22న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా లోని సమస్త వెనుకబడిన తరగతుల ప్రజానీకం బీసీ కమిషన్ బృందానికి ఆయా కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాలను అందజేయవలసినదిగా కోరారు. వ్యక్తులు నమోదుత, నమోదు కాని సంఘాలు తమ వాదనలకు మద్దతుగా తమ వద్ద ఉన్న సమాచారం, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని అన్నారు. దరఖాస్తు దారులు ధ్రువీకరణ అఫీడవిడ్ రూ. 20/- నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ పై (6) పత్రాలను సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ నోటిఫికేషన్ కు సంబంధించి పూర్తి సమాచారం https://www.telangana.gov.in అనే వెబ్ సైట్ పై ప్రకటన లభ్యంగా ఉంటుందని తెలిపారు.

# ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





(గద్వాల నవంబర్ 20 వుదయం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కళా యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 07 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు,మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుంది. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శనల కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ బి.ఎం. సంతోష్ మంగళవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం ధరూర్ మండలంలోని భూరెడ్డి పల్లి, మర్లబీడు, ధరూర్ మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ మంగమ్మ ఆధ్వర్యంలో కళాకారులు సంస్కృతిక ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుండి డిసెంబర్ 07 వరకు జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. ప్రతి రోజు మున్సిపాలిటీల్లోని ఆయా వార్డులు, మండలాల పరిధిలోని మూడు గ్రామాల్లో తెలంగాణ సంస్కృతిక సారథి కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇదే విధంగా గురువారం స్థానిక ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో సాయంత్రం 5 గంటలకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను రాష్ట్రస్థాయి కళాకారులతో ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొనున్నారు.

# గంజాయి ముఠా ను పట్టుకున్న పోలీసులు

**గంజాయి విక్రయించిన, రవాణా చేసిన కఠిన చర్యలు**



ధర్మపురి,నవంబర్ 20(వుదయం విలేఖరి): ధర్మపురిలో గంజాయి ముఠా అటకట్టించారు ధర్మపురి పోలీసులు వివరాల్లోకి వెళితే ఎస్సై మహేష్ తెలిపిన వివరాల మేరకు ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ పల్లె ప్రకృతి వనంలో 12 మంది అనుమానితులు సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో వారి వద్దకు వెళ్లి తనిఖీ చేయగా కిలో గంజాయి దొరికిందని వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా బీహార్ రాష్ట్రానికి చెందిన 12 మంది నీ అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. గంజాయి విక్రయించిన రవాణా చేసిన అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై మహేష్ హెచ్చరించారు.

# శాంతినగర్ లో ఘనంగా సంపతన్న జన్మదినోత్సవం వేడుకలు



(అలంపూర్ నవంబర్ 20 వుదయం ప్రతినిధి)అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసిసి కార్యదర్శి చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడి మొదటి సంవత్సరం పూర్తి కావస్తున్న శుభ సందర్భంలో మొదటిసారిగా మా నాయకుడి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మా ప్రియతమ నాయకుడి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డి , అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ , జోగులాంబ గద్వాల జిల్లా మహిళా అధ్యక్షురాలు, అలంపూర్ జోగులాంబ ఆలయ ధర్మకర్తలు నాగ శిరోమణి , రామాపురం జగన్ గౌడ్, దేవేంద్ర , చిన్ని బాబు , పైపాడు ఏసన్న , అలంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి 36 వేలు రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



(గద్వాల నవంబర్ 20 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని బోయలగూడెం చెందిన నాగమ్మ భర్త నర్సప్ప చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 36,000 వేల రూపాయల చెక్కును అందజేశారు. అదే విధంగా గద్వాల మండలం పరిధిలోని సంగాల గ్రామానికి సంబంధించిన మహిళా కు కళ్యాణ లక్ష్మి చెక్కును లక్ష నూట 116 రూపాయలు చెక్కు రూపంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, కౌన్సిలర్స్ దౌలు నరహరి గౌడ్, సుదర్శన్ నాయకులు, గోపిరెడ్డి, భాస్కర్ రెడ్డి , జగదీశ్వర్ రెడ్డి, గువ్వల గోపాల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

**రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**



ధర్మపురి,నవంబర్ 20(వుదయం విలేఖరి): ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యం విక్రయించాలని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్,రాయ పట్నం గ్రామల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ పిఎసిఎస్ చైర్మన్ సాయిని సత్తయ్య లతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ ధర్మపురి చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ ఏ 2320 సన్న రకాలకు 2320 తో పాటు 500 రూపాయలకు బోనస్ గా కలిపి 2820 రూపాయలను కామన్ రకాలకు 2300 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం సాయ శక్తుల కృషి చేస్తుందని, రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సహకార సంఘం వైస్ చైర్మన్ గటిక సత్తయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు ఎండి రఫీయొద్దీన్, ఎన్నం మధుకర్ రెడ్డి, కాశెట్టి రాజేష్, ప్రజా ప్రతినిధులు మండల వ్యవసాయ అధికారి సిందుజా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్,ధర్మపురి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్,రాందేని మొగిలి, వావిలాల ప్రకాష్,కొమురయ్య,శరత్, సతీష్, దేవవరం,మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో మంచి నాయకులను తయారు చేసింది సేవాదల్

**దేశంలో ఆర్ఎస్ ఎస్ ను ధీటుగా ఎదుర్కొంది సేవాదల్ మాత్రమే**

**ఒక వైపు మోడీ ,మరొకవైపు అమిత్ షాలు దేశానికి పట్టిన శని**

**అఖిలభారత సేవాదల్ అధ్యక్షులు లాల్జ్ జి దేశాయ్**




హైదరాబాద్ నవంబర్ 20 ()బీసేవాదల్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గాంధీ భవన్ లో సేవాదల్ 100 సంవత్సరాల ఉత్సవాలు ఘనంగా ప్రారంబమైనాయి. సేవాదల్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవాలకు జాతీయ అధ్యక్షుడు లాల్ జి దేశాయ్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. కాంగ్రెస్ లో మంచి నాయకులను సేవాదల్ తయారు చేసిందన్నారు. సేవాదల్ ఉన్నది ప్రజలకు సేవ చేసేందుకుప్రతి సేవాదల్ కార్యకర్త కష్టపడి కాంగెన్ అభివృద్ధి కోసం పనిచేయాలిగుజరాతీలు దేశాన్ని లూటీ చేస్తున్నారుఒక వైపు మోడీ ,మరొకవైపు అమిత్ షాలు దేశానికి పట్టిన శని మోడీ,అమిత్ షాలను గద్దె దించాలని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలిపిలుపు నిచ్చారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని అయ్యేవరకు ప్రతి సేవాదల్ కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. అనంతరం మాజీ ఎంపీ..మధుయాష్కీ గౌడ్మాట్లాడుతూ ఒక సేవాదల్ కార్యకర్తగా నేను గర్వపడుతున్నసేవాదల్ 100 సంవత్సరాల ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో %=ూా% ను సేవాదల్ ధీటుగా ఎదుర్కొందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సేవాదల్ కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పుడు కొంచెం సేవాదల్ కార్యక్రామాలు తగ్గాయని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సేవా దళ్ మరింత కృషి చేయాలన్నారు. వచ్చే ఐదేండ్లు కూడా కాంగ్రెస్ తెలంగాణ లో అధికారంలోకి వచ్చేందుకు సేవాదల్ కష్టపడి పనిచేయాలిఈ కార్యక్రమం లో ఎంపీ అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కేశవ రావ్, మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత తదితరులు పాల్గొన్నారు .

# మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన మెట్పల్లి డిఎస్పి



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 20 ( వుదయం ):మెట్ పల్లి డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రాములు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# నేటి నుండి 21 నుండి ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాలు..



హైదరాబాద్ నవంబర్ 20 ( )బీప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నవంబర్ 21 తేది నుండి 24 తేది వరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ప్రారంభించనున్నారని చైర్మన్ మెట్టు సాయికుమార్ గారు తెలిపారు. ముఖ్య అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ గారు,సీతక్క టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు హాజరు కానున్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు కూడా పాల్గొననున్నట్లు చైర్మన్ మెట్టు సాయికుమార్ గారు పేర్కొన్నారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నందు మత్స్యకారులు వివిధ రకాల ఫిష్ వంటకాలు చేసి ప్రదర్శిస్తారని, ప్రతిభ కనబర్చిన మత్స్యకారులు ప్రముఖల చేత అవార్డులు అందుకుంటారని తెలిపారు. హైదరాబాద్ మహా నగరంలో నవంబర్ 21వ తేది నుండి నవంబర్ 24 వ తేది వరకు నాలుగు రోజుల పాటు ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కొనసాగుతుందని అన్నారు. ఈ నెల 21వ తేది నుండి 24వ తేది వరకు హైదరాబాద్ లోని డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ దగ్గర, ఐమాక్స్ థియేటర్ పక్కన జరగబోయే ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఉత్సవాలకు రాష్ట్రంలోనున్న నలుమూలల నుండి మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కోరారు.

# సర్వే పూర్తయిన వెంటనే సమగ్ర కులాల లెక్కలు బహిరంగంగా ప్రకటించాలి

**బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్**

హైదరాబాద్ నవంబర్ 20 సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిన వెంటనే సమగ్ర కులాల లెక్కలు బహిరంగంగా ప్రకటించాలని బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుదవారం మాసబ్ ట్యాంకులోని బీసీ సంక్షేమ భవన్ కార్యాలయంలో డెడికేషన్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వరరావును కలిసివినతి పరెం సమర్పించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, విద్యా, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, పారిశ్రామిక,, ప్రైవేట్ రంగాలతో పాటు, చట్టసభలలో కూడా, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన ప్రకారం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి, బీసీల అభివృద్ధి కోసం ప్రతి వార్షిక బడ్జెట్ లో 50వేల కోట్లు కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం కాకుండా జనాభా దామాషా నిష్పత్తిన రిజర్వేషన్లు కల్పించాలని లేనియెడల బీసీ జాగ్రత్తగా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ గురుకులాలలో మౌలిక వసతుల లేమి తోపాటు ఆహార కల్తీ వల్ల విద్యార్థులు అస్వస్థత గురవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.